జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 24 | ఏప్రిల్ | 2025 ◆ పేజీలు : 5

## ఇష్టారీతిన ప్లెక్సీ, హోర్డింగ్లు ఏర్పాటుచేస్తే చర్యలు తప్పవ్

- భద్రాచలం ఏఎస్పీ హెచ్చరిక



**భద్రాచలం, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి :** భద్రాచలం సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడ పడితే అక్కడ ఇష్టారీతిన ఎవరైనా ప్లెక్సీలు, హోర్డింగ్లు ఏర్పాటు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ హెచ్చరించారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్లెక్సీలు, హోర్డింగ్లు ఏర్పాటు చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, అంతేకాకుండా వర్షాలు, ఈదురుగాలుల నేపథ్యంలో తెగిపోయి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు. గ్రామపంచాయతీ అధికారుల అనుమతి ప్రకారమే కేటాయించిన స్థలాల్లో ప్లెక్సీలు, హోర్డింగ్లు ఏర్పాటు చేసుకోవాలని, ఎవరైనా ఇష్టానుసారంగా నిబంధనలకు విరుద్ధంగా వాటిని ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాలకు కారకులయితే చట్టపరంగా వారిపై కఠినచర్యలు ఉంటాయన్నారు. ఎలాంటి పుట్టినరోజు, ఇతర కార్యక్రమాలకు సంబంధించి బ్యానర్లు అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తే వారిపై ఖచ్చితంగా చర్యలు ఉంటాయని, ప్లెక్సీలు, హోర్డింగ్లు ప్రిటింగ్ చేసే వారిపై కూడా చర్యలు తప్పవని ఏఎస్పీ చెప్పారు.



# అంబేద్కర్ ఆశయాల బాటలో బీజేపీ

- - బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు

**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 23,ప్రజాజ్యోతి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కిషన్ రెడ్డి పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన, జిల్లా జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ చింతల చెరువు శ్రీనివాస్ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు, గిరిజన మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బిక్కులాల్ నాయక్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ ఖండించిందని, వారి జీవితం మొత్తం అవమానాల మధ్య కొనసాగిందని అన్నారు. అంబేద్కర్ ప్రతి పాదించిన హిందూ కోడ్ బిల్లుకు మద్దతు ఇవ్వకపోవడం, ఆయనను పార్లమెంటుకు రాకుండా అడ్డుకోవడం, మరణానంతరం

మిగతా 2 లో...



## ఏజెన్సీ ఆణిముత్యాలను అందించిన లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు

**ఆలిండియా స్థాయి ర్యాంకులు సాధించినందుకు విద్యార్థులకు డిప్యూటీ సీఎం అభినందన**

**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి) :** ఇటీవల ఎన్టీఏ ప్రకటించిన మెయిన్స్ ఫలితాల్లో ఓపెన్ కేటగిరిలో ఆలిండియా స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడంతో పాటు తాజా ఇంటర్ ఫలితాల్లో అద్భుత విజయాలు కైవసం చేసుకున్న లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలో చిట్టచివరి నియోజకవర్గ ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలం లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలను ఏర్పాటు చేసి మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునిక పద్ధతుల్లో విద్యను అందిస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లాకే కాక తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా నిలుస్తూ ఏజెన్సీ ప్రాంతం నుంచి అణిముత్యాలను అందిస్తున్న లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు రాష్ట్రానికే గర్వకారణమని ఆయన అభినందించారు. సీనియర్ ఇంటర్లో 993/1000 ఇద్దరు విద్యార్థులు సాధించి రాష్ట్రంలో

మిగతా 2 లో...

## అక్రమంగా పశువులు తరిస్తున్న ట్రాలీని పట్టివేత



**టేకులపల్లి, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి :** అనుమతులు లేకుండా ట్రాలీ ఆటోలో అక్రమంగా తరలిస్తున్న మూడు ఎద్దులు, ఒక ఆవులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం కొత్త తండ గ్రామం సమీపనా ఉదయం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో సుజాతనగర్ వైపు వెళ్తున్న టీఎస్28టీ 9696 నెంబర్ గల ట్రాలీ ఆపి తనిఖీలు చేశారు. అందులో అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మూడు ఎద్దులు, ఒక ఆవును వేసుకొని వస్తున్న క్రమంలో టేకులపల్లి ఎ.రాజేందర్ ఆపి అనుమతి పత్రాలను అడగగా వారి వద్ద ఎటువంటి అనుమతి పత్రాలు లేవని వారు తెలపగా వాటిని స్వాధీనం చేసుకొని పాల్వంచ గోశాలకు ఆవులను పంపించి ట్రాలీపై, భూక్య ఈర్య, బానోత్ బిక్కులాల్ లపై కేసు నమోదు చేసినట్లు టేకులపల్లి ఎస్ఐ తెలిపారు.

## రజతోత్సవ పోస్టర్లను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే



**టేకులపల్లి,ఏప్రిల్23,ప్రజాజ్యోతి:** హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించతలపెట్టి బీఆర్ ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు లక్షలాదిగా తరలిరావాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కోరారు.రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరణ మండలం అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం ఇల్లందు ఎమ్మెల్యే ముఖ్య అతిథి చేతుల మీదుగా రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం తెలంగాణ రాష్ట్ర సమితిని ఏర్పాటు చేసి రాష్ట్ర సాధన కోసం అనేక ఉద్యమాలు చేసి న టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను

మిగతా 2 లో...

## ఏజెన్సీ ఆణిముత్యాలను అందించిన లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు

(మొదటి పేజీ తరువాయి...)

సంచలనం సృష్టించడంతో పాటు 990/1000కి పైగా ఐదుగురు విద్యార్థులు సాధించి ఉమ్మడి జిల్లాలో అగ్రస్థానంలో నిలవడం, జూనియర్ ఇంటర్లో సైతం ఎంపీసీ విభాగంలో 468/470తో పాటు బైపీసీలో 438/440 మార్కులు సాధించి రాష్ట్ర మొదటి ర్యాంకులు కైవసం చేసుకోవడంతో పాటు పదిమందికి పైగా 460/470 మార్కులు సాధించి చరిత్ర తిరగరాయడం అభినందనీయమన్నారు. విద్యను వ్యాపారధోరణిలో చూడకుండా ఏజెన్సీ కేంద్రంలో తక్కువ ఫీజుతో కార్పొరేట్ విద్యను అందిస్తూ లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు రాష్ట్రంలోనే ఉత్తమ ర్యాంకులు కైవసం చేసుకోవడాన్ని ఆయన కొనియాడారు. ఉమ్మడి జిల్లాలోనే భద్రాచలం విద్యార్థులను అగ్రస్థానంలో నిలిపిన యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థులకు భట్టి చేతులమీదుగా జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, మాగంటి రమేష్బాబు, మాగంటి సిరిలక్ష్మి, గణితం ఉపాధ్యాయులు ఎండీ.బషీర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రజతోత్సవ పోస్టర్లను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి...)

విజయవంతం చేయాలని, కెసిఆర్ పది సంవత్సరాల పాలన కాలంలో తెలంగాణ ప్రజలకు అన్ని విధాలుగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను ఆదుకున్న కెసిఆర్ కు మద్దతుగా నిలవాలని, రజతోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వరప్రసాద్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలు,బానోతు రామా, నాయకులు భూక్య లాలు నాయక్, భానోత్ మోహన్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల బాటలో బీజేపీ

(మొదటి పేజీ తరువాయి...)

మర్యాదలు చేయకపోవడం వంటి అనేక ఉదాహరణలు వెల్లడించారు.ఇక కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అంబేద్కర్ సిద్ధాంతాలను గౌరవిస్తూ పలు పథకాలు అమలు చేస్తోందని వివరించారు. రాజ్యాంగ దినోత్సవంగా నవంబర్ 26ను ప్రకటించడం, పంచ తీర్థాల అభివృద్ధి, భీమ్ యాప్ ప్రారంభించడం వంటి కార్యక్రమాల ద్వారా అంబేద్కర్ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు.కేంద్ర మంత్రివర్గంలో ఓబీసీ, ఎస్సీ,ఎస్టీ మంత్రులకు ప్రాధాన్యత ఇవ్వడం, న్యాయమూర్తుల నియామకాల్లో సమానత పాటించడం, 33 శాతం మహిళల రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడం వంటి చర్యలు బీజేపీ కట్టుబాటును చాటుతున్నాయని అన్నారు. జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రదాడిపై విచారం వ్యక్తం చేస్తూ, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ఉండేందుకు ప్రజలంతా ఏకతాటిపై ఉండాలని కోరారు. ప్రధానమంత్రి మోదీ ఉగ్రవాద నిర్మూలనకు దృఢసంకల్పంతో ముందడుగు వేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి, కో కన్వీనర్ బాలరాజు, మెట్ల వెంకటేష్, భద్రాచలం మండల అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా నాయకులు నాగబాబు, రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణికి బాసటగా ప్రభుత్వం, ఐఎన్టియుసి




**ఇల్లందు, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి :** గడ్డు పరిస్థితుల్లో ఉన్న సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం, ఐఎన్టియుసి బాసటగా నిలుస్తున్నాయని ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం ఐఎన్టియుసి ఏరియా ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోచికొండ సత్యనారాయణ మాట్లాడుతూ సింగరేణి మనుగడ కోసం సి అండ్ యండి ప్రభుత్వం, ఐఎన్టియుసి సంఘాలు పూర్తిగా సహకరించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర కనిస వేతనాల బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ సలహాలిస్తున్నారని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా శరవేగంగా వస్తున్న మార్పులు బొగ్గు ఉత్పత్తి రంగానికి శరాఘాతంగా మారినాయన్నారు. దీనికితోడు కేంద్ర ప్రభుత్వం గత 10సంవత్సరాలుగా బొగ్గు గనులను అదానికి ఇతర ఆశ్రిత పెట్టుబడి దారులకు కట్టబెట్టే చర్యలు చేపడుతుందని ఆరోపించారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం లోపభూయిష్ట విధానాలతో రాష్ట్రాన్ని,సింగరేణి బొగ్గు గనులను భ్రష్టు పట్టించడం జరిగిందని విమర్శించారు. గత పదేళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి తెలంగాణ ఉద్యోగ వనరుగా విరాజిల్లిన సింగరేణికి కొత్త గనులు రాకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కేసిఆర్ ప్రభుత్వం భేషజాలకు పోయి నూతన గనులు లేకుండా చేసి భవిష్యత్తును అంధకారం చేసిందని పేర్కొన్నారు. అనేక సవాళ్ళ మధ్య కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నాయకత్వంలో సింగరేణిని గాడిలో పెట్టె ప్రయత్నాలు మొదలు పెట్టారని తెలిపారు. ముందుగా సి అండ్ యండి పదవీకాలాన్ని పొడిగించే ప్రతిపాదనను కేంద్రానికి పంపి అనుమతులు సాధించారన్నారు. అంతే కాకుండా సింగరేణి కార్మికోద్యమ నాయకుడు, సంస్థ గతంలో సిక్ ఇండస్ట్రీ గా మారినప్పుడు అప్పటి ప్రధాని పివి నరసింహారావు, ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ లను కలిసి రూ. 400 కోట్ల అప్పుకు మారటోరియం సాధించిన ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ శ్రీ బి. జనక్ ప్రసాద్ ను కనీస వేతనాల చట్టం అమలు బోర్డు చైర్మెన్ గా నియమించడం జరిగిందని తెలిపారు. వీరిరువురూ సింగరేణి మహర్దశకు అహర్నిశలు కృషి చేస్తున్నారని, మానవతావాది రాహుల్ గాంధీ మార్గదర్శనలో రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం సింగరేణిలో దిద్దుబాటుకు శ్రీకారం చుట్టిందని స్పష్టం చేశారు. ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ నివేదనకు స్పందించి సి అండ్ యండి బలరామ్ నాయక్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబుల సహాయంతో సుమారు 30 వేల కాంట్రాక్ట్ కార్మికులకు మొట్టమొదటిసారిగా బోనస్ గా రూ. 5 వేలు ఇచ్చారన్నారు. రాష్ట్రంలో కార్మిక సంక్షేమాన్ని కాంక్షించే పాలన అని రుజువైందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన ఒడిస్సా లోని నైని బ్లాక్ బొగ్గు గని అన్నారు. నైనీ గని అనుమతుల కోసం భేషజాలు పక్కన పెట్టి అక్కడి బీజేపీ ముఖ్యమంత్రిని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కలిసి అనుమతులు సాధించి బొగ్గు గని ఉత్పత్తి ప్రారంభించారని స్పష్టం చేశారు. బొగ్గు డిమాండ్ తగ్గుతున్న నేపథ్యంలో రాజస్థాన్ లో థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ప్రారంభించడం జరిగిందని, అదేవిధంగా జైపూర్ పవర్ ప్లాంట్ ను విస్తరించే చర్యలు కూడా ప్రారంభమయ్యాయన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం కొత్త గనుల కోసం కనీస ప్రయత్నం చేయలేదని, ఫలితంగా పరిస్థితి ఇట్లాగే కొనసాగితే పదేళ్లలో సింగరేణి మొత్తం మూతపడాల్సిందేనని, ఈ ప్రమాదాన్ని గుర్తించి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర ప్రభుత్వానికి నూతన గనులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి కొత్త గనులు కేటాయించవలసిందిగా కోరినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో జనక్ ప్రసాద్ చొరవ తీసుకుని కెకె 6 గనిని త్రవ్వేందుకు, ఆర్కే ఓసికి వీలైనంత త్వరగా పర్మిషన్ లు రప్పించి పునప్రారంభించేందుకు సంస్థను ఒప్పించారన్నారు. అదేవిధంగా చెన్నూరులో కూడా నూతన గనిని సంస్థ త్వరలో ప్రారంభించడానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో బొగ్గు నిల్వలు ఉన్నప్పటికీ మూసివేసిన గనులలో సాధ్యమైన వాటిని త్రవ్వాలని యజమాన్యంతో చర్చించి అంగీకరించేలా కృషి చేయడం జరిగిందని తెలిపారు. ఉత్పత్తిపైనే కాకుండా కార్మికుల సంక్షేమమారోగ్యంపై ప్రభుత్వం, ఐఎన్టియుసి, సి అండ్ యండి కలిసి హైదరాబాద్ లో సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి నిర్మించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. కార్మిక లోకం వాస్తవాలను గ్రహించి ఐఎన్టియుసిని ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో ఐఎన్టియుసి జెకె ఓసి అసిస్టెంట్ పిట్ సెక్రటరీ బాబురావు, మాధవరావు, కెటిసి పిట్ సెక్రెటరీ అశోక్, ఐఎన్టియుసి నాయకులు పాల్గొన్నారు.

## మెరిట్ స్కాలర్షిప్ కోసం ధరఖాస్తు చేసుకోండి

- ఇల్లందు ఏరియా జిఎం వీసం కృష్ణయ్య



**ఇల్లందు, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగుల పిల్లలు మెరిట్ స్కాలర్షిప్ కోసం ధరఖాస్తు చేసుకోవాలని ఏరియా జిఎం వీసం. కృష్ణయ్య బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా 2024-25 విద్యా సంవత్సరానికి గాను, ఉద్యోగుల పిల్లలు నీట్ / ఎంసెట్, ఎన్ఐటి (జెఈఈ మెయిన్స్)/ ఏఐఐయంఎస్/ బిట్ శాట్ ప్రవేశ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి, సంబంధిత విద్యాసంస్థల్లో అడ్మిషన్ పొందిన వారికి సింగరేణి సంస్థచే ప్రతి విద్యా సంవత్సరం మెరిట్ స్కాలర్షిప్ పొందుటకు ఉద్యోగులు సంబంధిత గని, విభాగాలలో దరఖాస్తుతో పాటు ర్యాంక్ కార్డు, అలాట్మెంట్ ఆర్డర్, అడ్మిషన్ కార్డు, ఫీజు చెల్లించిన రశీదు జతపరచాలని సూచించారు. ఎంసెట్ / నీట్ ప్రవేశ పరీక్షల్లో 2వేల నుంచి 8వేల లో ర్యాంక్ లోపు ఉన్న వారే అర్హులని పేర్కొన్నారు.

## విద్యుత్ లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలి

- - మాజీ వార్డ్ మెంబర్ బండారు శరత్ బాబు




**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణంలోని నాలుగో వార్డ్ పరిధిలోని డాక్టర్ చంద్ర ప్రసాద్ వీధి ఇందిరా మార్కెట్ ఆర్యవైశ్య సత్రం వీధి లో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని నాలుగో వార్డ్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఏఈకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాజీ నాలుగో వార్డ్ మెంబర్ సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు మాట్లాడుతూ రోజురోజుకీ ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో నాలుగో వార్డ్ పరిధిలోని కొన్ని ఏరియాలలో విద్యుత్ అప్ అండ్ డౌన్ అవుతూ లో వోల్టేజ్ సమస్యతో ఏసీలు, కూలర్లు కూడా తిరిగే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వార్డు పరిధిలో అనేకచోట్ల ఈ సమస్య ఉన్నప్పటికీ విద్యుత్ అధికారులు చొరవ చూపి ట్రాన్స్ఫార్లు ఏర్పాటు చేయడంతో చాలావరకు సమస్య పరిష్కారం అయిందని, ఇదే సందర్భంలో వార్డు పరిధిలో ఇందిరా మార్కెట్ డాక్టర్ చంద్ర ప్రసాద్ వీధి ఆర్యవైశ్య సత్రం పరిసర ప్రాంతాలలో సమస్య ఇంకా తీవ్రమవుతుందని ఈ ప్రాంతంలో కూడా ట్రాన్స్ఫారాలు ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. స్పందించిన విద్యుత్ శాఖ ఏఈ వీలైనంత త్వరగా లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎస్ డి ఫిరోజ్, వై ఉపేంద్ర, బి చైతన్య ఎం వెంకటేశ్వర్లు, నజీర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు .

# ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జిల్లా సదస్సుని జయప్రదం చేయండి

- 10 కోట్ల గిరిజనుల హక్కులని కాపాడుకుందాం
- ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం




భద్రాచలం టౌన్, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి : భారతదేశంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న అడవి ముద్దు బిడ్డలు ఆదివాసీల హక్కులను కాపాడుకోవడం కోసం, హక్కుల పరిరక్షణకై ఏప్రిల్ 25న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి సదస్సు భద్రాచలంలో జరుగుతుందని, దీనికి అధిక సంఖ్యలో ఆదివాసి గిరిజనులు పాల్గొని జయప్రదం చేయాలని ఆలిండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, రాష్ట్ర కన్వీనర్ సుర్గపాక నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అనంతరం పోస్టర్ ల ఆవిష్కరణ చేయడం జరిగింది. బుధవారం భద్రాచలంలో జరిగిన ఆదివాసి ట్రైబల్ ఫోరం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో గిరిజనులు ఎన్నో వివిధ జాతులుగా ఉన్నారు. దట్టమైన అడవి ప్రాంతంలో కొంతమంది సమీప అడవి ప్రాంతంలో నివసిస్తున్నారు. దేశంలో 145 కోట్ల జనాభాలో 10కోట్లమంది ఆదివాసీలే అని, ఈ జనాభాలో 420 గిరిజన తెగలు ఉన్నాయని, ఐదు ఆరో షెడ్యూల్ గిరిజన నివాస ప్రాంతాల్లో 80% ఖనిజాలు, విస్తరణమైన భూభాగం జలవనరులు అటవీ సంపద ఉందని, ఆదివాసుల కోసం అనేక చట్టాలను పిసా యాక్టు 1/70 లాంటివి ఉన్న అవి గిరిజనులకు ఉపయోగపడే విధంగా లేకుండా, చట్టాలు ఉన్నవాడికి చుట్టాల క్రమంలో ఆదివాసీల హక్కుల చట్టాలను ఉల్లంఘిస్తూ పాలకులే అటవీ ప్రాంతంలో ఆదివాసీలను వెల్లగొట్టడం కోసం దాడులు హత్యలు చేస్తున్నటువంటి పరిస్థితి ఉంది అని అన్నారు. అటవీ ప్రాంతంలో 83 రకాల సంపద వారి చేతిలో ఉంటే ఆ ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడానికి ప్రయత్నాలు జరుగుతుంది అని, ఆదివాసి గిరిజనుల హక్కుల కాపాడడం కోసం గతంలో ఈ ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ రాష్ట్ర నిర్మాణ కమిటీలు ఏర్పాటు చేసుకొని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నిర్మాణ సదస్సును నిర్వహిస్తున్నాము అన్నారు. దీనికి అధిక సంఖ్యలో ఆదివాసి, మేధావులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలు ఏఐటిఎఫ్ జిల్లా నాయకులు మోకాల్ల రమేష్, సున్నం భూలక్ష్మి, తోట నాగమణి, సతీష్‌సూర్యకాంతం తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి మానవత్వాన్ని చాటుకున్న భూక్య రంజిత్ నాయక్

- 18వ సారి ఓ పాజిటివ్ బ్లడ్ రక్తదానం చేసిన భూక్య రంజిత్ నాయక్



భద్రాచలం టౌన్, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి : భద్రాచలం పట్టణం లోని అంబేద్కర్ సెంటర్ నందు చేతన మీ సేవ నిర్వాహకులు భూక్య రంజిత్ నాయక్ 18 వ సారి రక్తదానం చేసి మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. భద్రాచల పట్టణం లోని పాత ఎల్ఐసి ఆఫీస్ రోడ్ లో గల ఉదయ హాస్పిటల్ లో అశ్వాపురం మండలం రామచంద్రపురం సిపిఎం పార్టీ గ్రామ శాఖ సభ్యులు రైతు సంఘం నాయకులు బద్దం సెంబిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. రక్త శాతం తక్కువగా ఉండటంతో వైద్యులు ఎమర్జెన్సీగా రక్తం ఎక్కించాలని సూచించారు. రక్తం దొరకక ఇబ్బంది పడుతున్న పరిస్థితి చేతన మీసేవ నిర్వాహకులు భూక్య రంజిత్ నాయక్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు ఓ పాజిటివ్ బ్లడ్ రక్తదానం చేయించి అనారోగ్యంతో బాధపడుతున్న సెంబిరెడ్డిని ఆదుకున్నారు. ఈ సందర్భంగా రక్తదాతకు ట్రస్ట్ నిర్వహకులు బంధువులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రాతినిధ్య సంఘ ప్రతినిధులతో ఏరియా స్థాయి మంత్లీ సమావేశం



ఇల్లందు, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి : సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా, ప్రాతినిధ్య సంఘ ప్రతినిధుల మధ్య బుధవారం ఏరియా స్థాయి మంత్లీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఎస్సియంఎల్ యు – ఐఎన్టియుసి) ఏరియా వైస్‌ప్రెసిడెంట్ జె.వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఇల్లందు ఏరియాలో పనిచేసే కార్మికులు వారి పని స్థలాలలో ఎదుర్కొనే పలు సమస్యలు, విన్నపాలను జియం వీసం. కృష్ణయ్య దృష్టికి తీసుకువచ్చి, వాటిని పరిష్కారించాలని కోరారు. ఏరియా జీఎం స్పందించి సాధ్యమయ్యేంతవరకు ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం రామస్వామి, జెకె ఓసి పిఓ కృష్ణమోహన్, ఏజీయం (ఐఈడి) గిరిధర్ రావు, ఏరియా ఇంజనీర్ ఆర్వీ నరసింహరాజు, డిజియం (సివిల్) రవికుమార్, డిజియం (పర్సనల్) జీవి. మోహన్ రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, ప్రాతినిధ్య సంఘ బ్రాంచ్ సెక్రటరీ భూక్యా నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ మెంబెర్ బండి రాము, అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల వద్ద నీడ, మంచినీటి సౌకర్యం కల్పించాలి

- నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి
- జిల్లా పంచాయతీ అధికారి - చంద్రమౌళి





పాల్వంచ, ఏప్రిల్ 23,ప్రజా జ్యోతి :పాల్వంచ మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి మాట్లాడుతూ, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందికి ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొని సూచనలు చేయడం జరిగింది. ఉపాధి హామీ పనుల వద్ద నీడ,మంచినీటి సౌకర్యం కల్పించాలని, కూలీలు కనీసం 300 రూపాయలు వచ్చే విధంగా మార్కింగ్ ఇచ్చి పనులు చేయించాలని, ఫారం పాండు, కచ్చా రోడ్డు నిర్మాణం పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామపంచాయతీ ద్వారా నాటిన మొక్కలకు ప్రతివారం ట్యాంకర్ ద్వారా మొక్కలకు నీళ్లు పోసి బతికించాలని సూచించారు. ఈ సమావేశంలో ఇన్చార్జి ఎంపీడీవో సుధాలక్ష్మి, ఎంపీఓ నారాయణ, ఏపీవో ఫోరండ్ల రంగా, ఇరిగేషన్ ఏఈ దేవదాస్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బకాయిలు, కనీస సౌకర్యాలు కల్పించాలి

- బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్



లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలకు రెండు వారాల పెండింగ్‌లో ఉన్న కూలీల బకాయిలను చెల్లించాలని భారతీయ జనతా పార్టీ లక్ష్మీదేవపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు కనీస సౌకర్యాలను కల్పించడం లేదని ఆరోపించారు. పని ప్రదేశంలో తాగడానికి నీళ్లు లేక, సేద తీరేందుకు టెంట్ సౌకర్యం లేక కూలీలు ఎండలోనే మండిపోతున్నారని పనిచేసిన పేమెంట్ చేయట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూలి డబ్బులు చెల్లించకపోవడంతో తినడానికి తిండి లేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంతోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో అంకుబాబుకు పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పుణ్యానాయక్. కవిత. కళ. చిట్టమ్మ. షిఫియా తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

బూర్గంపహాడ్, ఏప్రిల్23 ప్రజా జ్యోతి : బూర్గంపహాడ్ మండలం ఇరవెండి గ్రామంలో బుధవారం నిర్వహించిన నాభిశిల బొడ్రాయి, ముత్యాలమ్మ, అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో గ్రామదేవతల పండుగలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.అనంతరం ఉత్సవ నిర్వాహకులు ఎమ్మెల్యే ను శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి ట్రస్ట్ డైరెక్టర్,ఇరవెండి మాజీ ఎంపీటీసీ సభ్యులు వల్లూరిపల్లి వంశీకృష్ణ,మాజీ జడ్పీటిసి బట్టా విజయ గాంధీ, మాజీ సర్పంచ్ కొర్స లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# కొర్రమేను చేపల పెంపకంపై అవగాహనా

ఇల్లందు, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి: జిల్లా కలెక్టర్, డీఆర్డిఓ సూచనల మేరకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (డిఆర్డిఏ) అండ్ సెర్ప్ ఉదయ్ ఆక్వా కంపెనీ ఆధ్వర్యంలో బుధవారం మండల మహిళా సమైక్య కార్యాలయంలో కొర్రమేను చేపల పెంపకంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయ్ ఆక్వా కంపెనీ ప్రతినిధులు, డీఆర్డిఏ అధికారులు మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సహాయంతో మహిళా సంఘ సభ్యులు, రైతులు వ్యవసాయంతోపాటు ఒకసారి పెట్టుబడితో నిరంతరం ఆదాయం వచ్చే విధంగా ఈ కొర్ర మేను చేపల పెంపకానికి అవకాశం ఉందన్నారు. కొర్రమేను చేపలు అన్ని పరిస్థితులలో తట్టుకొని ఉంటాయని, మహిళా రైతులు 4 గుంటల భూమి వైశాల్యంలో ఒక పావు గుంట పివిసి వాటర్ ట్యాంక్, మిగిలిన ముప్పావు గుంట స్ట్రక్చర్ నిర్మాణం, 3 గుంటల భూమిలో పారం పాండు నిర్మించేందుకు రూ. 3.50 లక్షలతో దాన, తదితర పనులు పూర్తి నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. మొత్తం యూనిట్ ఖర్చు రూ. 4,41,795 అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పీఎంఈజీపి పథకం ద్వారా రూ. 1.40లక్షల సబ్సిడీ ఉంటుందని, దీనితోపాటు ఉపాధి పథకం ద్వారా ఫారం పాండ్ ఉచితంగా లబ్ధిదారులు నిర్మించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ





కార్యక్రమంలో ఇన్చార్జి డిపిఎం వెంకయ్య, యూనియన్‌బ్యాంకు మేనేజర్ బాలకృష్ణ, టిజిబి బ్యాంక్ మేనేజర్లు సత్య కీర్తి, కోటయ్య, ఫీల్డ్ ఆఫీసర్లు ఆనంద్, వీరన్న, ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్లు సురేష్, శివ, రామకృష్ణ, ఉదయ్ ఆక్వా టెక్నికల్ మేనేజర్ విద్యా, అకౌంటెంట్ వైష్ణవి, ఐకెపి ఏపియం దుర్గారావు, ఉద్యోగులు నాగేంద్ర, నరసింహారావు, భూలక్ష్మి, రామ్మూర్తి, కొమ్మలు, లాలయ్య, సంపత్, అకౌంటెంట్ నంద కుమారి, సీఈఓ ప్రగతి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐతో బోధన విద్యార్థులకు వరం

- డిఈఓ వెంకటేశ్వర చారి




**బూర్గంపహాడ్,ఏప్రిల్23, ప్రజా జ్యోతి:** ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(కృత్రిమ మేధస్సు)తో బోధన విద్యార్థులకు వరంగా మారిందని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి అన్నారు. బుధవారం బూర్గంపాడు మండలం అంజనాపురం గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో పేరెంట్స్ ,టీచర్స్ మీటింగ్ కు ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న ఏఐ ప్రోగ్రాం గురించి విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించారు. అంజనాపురం పాఠశాల అభివృద్ధి పథంలో జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉన్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులతో చెప్పారు. పాఠశాలలో ఎటు చూసినా ప్రకృతి పులకరిస్తోందని,మొక్కల సంరక్షణకు కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అభినందించారు.అనంతరం విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డ్స్,నోట్ బుక్స్ అందించి ఈ వేసవి సెలవులలో వాటిని రాసే విధంగా సూచనలు చేశారు. అలాగే ఐదవ తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ డే సందర్భంగా కేక్ కట్ చేసి వారి సమక్షంలో విద్యార్థులకు ఆహ్లాదాన్ని పంచారు.ఈ సందర్భంగా పిటీఎం సభ్యులు,ఎఎపిసి చైర్మన్,ఉపాధ్యాయులు డీఈఓ ను సన్మానించారు.ఈ కార్యక్రమం లో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం తేజావత్ కిషన్ రావు,ఉపాధ్యాయులు టి.బాబు రావు,ఎస్ శంకర్,ఎస్ సునీత,బి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్లకు పెద్దపీట వేయడం పట్ల హర్షం



**ఇల్లందు, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి:** 2017 నుండి పార్టీలో ఉన్న వారికే సంస్థాగత పదవులు, సీనియర్లకే పెద్దపీట అని హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ నిర్ణయం తీసుకోవడం పట్ల ఏఐసిసి అనుబంధ కిసాన్ ఖేత్ నేషనల్ కో – ఆర్డి నేటర్, ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి, అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు యండి. ఖాజా గౌస్ మోహి నుద్దీన్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లా డుతూ 2017 నుంచి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని, గత బిఆర్ఎస్ పాలనలో ఎన్నో ఇబ్బందులను తట్టుకొని ఉన్న వారికే ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరమ న్నారు. ఇలా పార్టీ కోసం పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇస్తే పార్టీ బలో పేతం కోసం మరింత కష్టపడతారని తెలిపారు. అదేవిదంగా పార్టీ పదవుల కోసం జిల్లాకు ఇద్దరు పరిశీలకులను నియమించడం జరిగిందన్నారు.

## న్యూ ఆక్స్ఫర్డ్ స్కూల్లో పదవ గ్రాడ్యుయేషన్ సెలబ్రేషన్స్



**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 23, ప్రజా జ్యోతి :** అన్నపరెడ్డి పల్లి మండల కేంద్రంలో ఉన్న న్యూ ఆక్స్ఫర్డ్ పాఠశాలలో పదవ గ్రాడ్యుయేషన్ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. న్యూ ఆక్స్ఫర్డ్ పాఠశాల ప్రిన్సిపల్ వై . విజయభాస్కర్, కళావతి దంపతులు విద్యార్థులను సత్కరించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, సర్టిఫికెట్స్ అందజేశారు. విద్యార్థులు అందరూ గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా పాటలు, డిజె డాన్స్ లతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన మేడే ఉత్సవాలు జరపాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**చుంచుపల్లి .. ఏప్రిల్ 23 ప్రజాజ్యోతి** ప్రపంచ కార్మికుల పర్వదినం మేడే ఉత్సవాలను గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. లక్ష్మీదేవిపల్లి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన చుంచుపల్లి సిపిఐ కార్యాలయం రజబ్ అలీ భవన్లో బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ కార్మికులు, పేద ప్రజల పక్షాన నిల్చున్నది ఎర్రజెండానేనని, వారికి అనేక హక్కులు, సౌకర్యాలు సాదించి పెట్టింది ఎర్రజెండానేనని అన్నారు. కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక ఏఐటీయూసీ, సిపిఐ పోరాటం ఉందని అన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి హామీ చట్టం సాధించి పెట్టింది కమ్యూనిస్టులేనని అన్నారు. ఎమ్మెల్యేగా కూనంనేని సాంబశివరావు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని, మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేశామని, భవిషత్తులో మరింత అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల చట్టాలని, హక్కులను కాలరాసే చర్యలకు పాల్పడుతోందని దీని గ్రామీణ కార్మికులు, ప్రజలు వ్యతిరేకించి కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తున్న పోరాటాల్లో కలిసి రావాలని పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా అన్ని గ్రామాల్లో, కార్మిక క్షేత్రాల్లో జెండావిష్కరణలు జరపాలని, సదస్సులు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి చికాగో అమరవీరుల స్ఫూర్తిని ప్రజల్లో నింపాలని పిలుపునిచ్చారు. సమావేశంలో దీటి లక్ష్మీపతి, వాసిరెడ్డి మురళి, గెద్దాడు నగేష్, కంటెం శ్రీనివాసరావు, మాడే రాంప్రసాద్, కంటెం సత్యనారాయణ, దారా శ్రీనివాస్, కోడి లింగయ్య, మాధవరావు, రమణయ్య, లక్ష్మయ్య, రాధాకృష్ణ, దేవరగట్ల రాంబాబు, సాగర్, సత్తిబాబు, రాజు, మిర్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సాయి చరిష్మ కు ఘన సన్మానం

- వైద్య సేవలను కొనియాడిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లెందు, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి:** ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ గా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ పసుమర్తి సాయి చరిష్మ ను బుధవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ఘనంగా సన్మానించారు. బుధవారం ప్రకృతి ఆరోగ్య మహాసభలు ఇల్లెందు పాత బస్టాండ్ అయితా కాంప్లెక్స్ లో ఘనంగా జరిగాయి. ఇల్లెందులో సీనియర్ జర్నలిస్ట్, మెడికల్ షాపు అసోసియేషన్ అధ్యక్షులు పసుమర్తి లక్ష్మణరావు కూతురు సాయి చరిష్మ ఉన్నత వైద్య విద్యను అభ్యసించి స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో తన వైద్య సేవలను అందిస్తున్నారు. ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ప్రముఖ ప్రజాకవి కాళోజీ నారాయణరావు అవార్డు గ్రహీత జయరాజ్, డీఎస్పీ ఎన్. చంద్రభాను, మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాయి చరిష్మ సేవలను ఎమ్మెల్యే కోరం కనకయ్య కొనియాడారు. చిన్న వయసులోనే ఉన్నత వైద్య విద్యను అభ్యసించి, మంచి అనుభవంతో ఏజెన్సీ ప్రాంతమైన ఇల్లెందులో వైద్య సేవలను అందించడం అభినందనీయమని కొనియాడారు.

## భద్రాద్రి రామయ్యకు ఘనంగా నిత్యకల్యాణం




**భద్రాచలం కల్చరల్ , ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి ):** భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో సీతారాముల కల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులకు బేడామండపంలో శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

## వ్యక్తిపై కేసు నమోదు



**ఇల్లందు, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి :** రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న ఆటోను ఢీకొన్న ఘటనలో ఆటో డ్రైవర్ భద్రు ఫిర్యాదు మేరకు బుధవారం ఇల్లందు పోలీసులు కేసు నమోదు చేశారు. పాత బస్టాండ్ సమీపంలోని ఆర్ సియం చర్చి వద్ద ఆగి ఉన్న ఆటో ను ట్రాక్టర్ ఒక్కసారిగా వచ్చి ఢీకొన్న ఘటనలో ఆటో ధ్వంసమైంది. దింతో ఆటో డ్రైవర్ భద్రు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సమ్మర్ స్పెషల్ డాన్స్ కోచింగ్ సెంటర్ ప్రారంభం




**ఇల్లందు, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి:** పట్టణంలోని ఎమ్మార్జీ నారాయణ స్కూల్ లో వెంకట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమ్మర్ స్పెషల్ డాన్స్ కోచింగ్ సెంటర్ ను బుధవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో 45 రోజులపాటు సమ్మర్ స్పెషల్ డాన్స్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ జె. వెంకటేశ్వర్లు, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, నాయకులు శంకర్, సతీష్, వెంకట్ డాన్స్ అకాడమీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో దగాపడ్డ దళితుల చైతన్య యాత్ర ప్రారంభం

- యాత్రను ప్రారంభించిన సింగరేణి రిటైర్డ్ జిఎం ఆనందరావు
- హక్కులు అమలయ్యే వరకు వెనుతిరిగేది లేదన్న బొమ్మెర శ్రీనివాస్



**టేకులపల్లి, ఏప్రిల్24, ప్రజాజ్యోతి:** షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి జేఏసీ ఐక్య సంఘాల వేదిక ఆధ్వర్యంలో టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామంలో ఏజెన్సీ ప్రాంతలో దగాపడ్డ దళితుల మేలుకో చైతన్య యాత్ర ను సింగరేణి రిటైర్డ్ జిఎం ఆనందరావు జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో తొలగించిన ఎస్సీ,బిసి స్థానిక జెడ్పిటిసి,ఎంపీటీసీ,రిజర్వేషన్ స్థానిక ఉద్యోగ నియామకాలు వెంటనే అమలు చేయాలి వారు డిమాండ్ చేశారు. కట్టుకున్న ఇంటిపైన సాగు భూమి,పోడు భూమిపై ఆంక్షలు లేకుండా అక్కుపత్రాలు ఇచ్చి అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతం పేరుతో షెడ్యూల్డ్ కులాలను హక్కులకు దూరం చేయొద్దని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలు దగా పడ్డ దళితులను ఆదుకోవాలని వారు వేడుకున్నారు. ఈ చైతన్య యాత్ర గ్రామాలు, మండలాలు, జిల్లాలు చుట్టుకొని హైదరాబాద్ నగరాన్ని తాకుతుందని దీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అంకినీడు ప్రసాదు షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ కాకెల్లి సైమన్, మంద వెంకటేశ్వర్లు, రాష్ట్ర కోఆర్డినేటర్ ఎనగంటి కృపాకర్, ఐక్య సంఘాల వేదిక జిల్లా నాయకులు మెంతిని ప్రభాకర్ ,అరుణోదయ కళామండలి జిల్లా కళాకారుడు మెంతిని కొండలరావు, నరాల రాజేష్, జిల్లా నాయకులు మీసాల రాములు, సరికొండ స్వామి,కత్తుల వెంకన్న, ఎనగంటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట లో కొత్త అడ్మిషన్స్



**టేకులపల్లి, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి:** వేసవి సెలవుల్లో విద్యార్థులు ఇంటి వద్ద రైటింగ్ స్కిల్స్ పెంపొందించుకునేందుకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపిన నోట్ బుక్స్ ను బుధవారం పాఠశాల చివరి వర్కింగ్ డే సందర్భంగా బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యా సంవత్సరం చివరి రోజు జరిగిన మెగా పీటీఎం(పేరెంట్స్ టీచర్స్) సమావేశంలో విద్యార్థులకు పంపిణీ చేశారు.ఇన్చార్జి హెచ్ఎం జర్పుల పద్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ మెగా పిటీఎం సమావేశంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ పొగాకు లక్ష్మి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎం మంగీలాల్, స్కూల్ రిటైర్డ్ హెచ్.ఎం.మేకల జ్యోతిరాణి గ్రామ పెద్దలు బుర్ర ధర్మయ్య గౌడ్ చేతుల మీదుగా విద్యార్థులకు ఈ నోట్ బుక్స్ ను, ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. డ్వాక్రా గ్రూప్ సభ్యులకు కొత్త యూనిఫారమ్ లు కుట్టడానికి క్లాత్ ను అందజేశారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశానుసారము వేసవి సెలవుల్లో విద్యార్థులను ఇళ్ల వద్ద తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధతో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే విధంగా వేసవి చెక్ లిస్ట్ లు ఇచ్చి, ప్రతీ రోజూ పిల్లలు అభ్యసన కోసం రెండు పేజీలు రాయించే విధంగా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్ స్పష్టం చేశారు. ఇంగ్లీష్ లెక్కలు మాధ్యమాలలో నిరంతరం నోట్ పుస్తకాల ద్వారా ప్రాక్టీస్ చేపించాలని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. మెగా పేటీఎం కేక్ కట్ చేశారు.ఎక్కువ సంఖ్య లో విద్యార్థుల తల్లి దండ్రులు హాజ రైన ఈ మెగా పేటీఎం కార్యక్రమంలో ఐఈఆర్ పి టీచర్ నీరజా షారోన్, సిఆర్పీ అబ్బయ్య,అంగన్వాడీ టీచర్స్ గుర్రం విజయలక్ష్మి,విజయ, తల్లిదం డ్రులు వల్లాల కృష్ణ, బుర్రి జగదీష్, నరసింహారావు, బాలాజీ, నవగ న్య, నవ్య, రాణి, సారిక, భాగ్య శ్రీ, శ్వేతా, శాంతి, రజిత, డ్వాక్రా గ్రూప్ల నుంచి రోజా, భవాని,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బడిబాట కరపత్రాలు పంపిణీ చేసి, అంగన్వాడీ సెంటర్ల నుంచి ఐదు కొత్త అడ్మిషన్స్ చేయించారు.

# రజత పతకం సాధించిన భవాని శంకర్ ను అభినందించిన-మాజీ మంత్రి వనమా



**పాల్వంచ, ఏప్రిల్ 23,ప్రజా జ్యోతి:** ఖమ్మంలో జరిగిన రెండు జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో 93 కేజీల కేటగిరీలో పాత పాల్వంచకు చెందిన కిలారు భవాని శంకర్ రజత పతకం సాధించారు.ఈ సందర్భంగా పాత పాల్వంచ స్వగృహానికి విచ్చేసిన భవాని శంకరుని సన్మానించి అభినందనలు తెలిపిన వనమా. భవిష్యత్తు లో మరిన్ని పతకాలు సాధించాలి అని అభిలాషించారు.

# ప్రపంచ పుస్తక దినోత్సవం... రోజు

- ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ.



**టేకులపల్లి,ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి :** ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా వేసవి సెలవుల్లో విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ఇంగ్లీష్,లెక్కలు సబ్జెక్ట్ ల్లో ప్రాక్టీస్ చేసుకునే విధంగా ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ (ఐ ఎస్ జి ఎఫ్ ) ఆధ్వర్యంలో ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది.ఎస్ జి ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్ చేతుల మీదుగా జరిగిన ఈ పంపిణీ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ ఉమెన్స్ గిల్డ్ జిల్లా కో –ఆర్డినేటర్ ఎం.జ్యోతి రాణి, ఇన్చార్జి హెచ్ఎం జరపల పద్మ, ఐఆర్పి టీచర్ నీరజ షారోన్, అంగన్వాడీ టీచర్స్ విజయ లక్ష్మి, విజయ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాఠశాలకు బీరువా, ర్యాకులు వితరణ



**ఇల్లందు, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి :** మండలంలోని ఎంపిపిఎస్ ముత్తారపుకట్ట పాఠశాలకు పలువురు దాతలు బీరువా, ర్యాకులను కిన్నెర మల్లేష్ కుమార్, యశోదలు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కబ్బాకుల రవి, ఉపాధ్యాయుడు ఆరెం రవికుమార్ లకు వితరణగా అందజేశారు. బుధవారం ఎంపీపీఎస్ ముత్తారపుకట్ట పాఠశాలలో జరిగిన పిటిఎం సమావేశంలో కిన్నెర మల్లేష్ కుమార్– యశోద దంపతులు పాఠశాలకు బీరువా, ఎస్ యంసి చైర్మన్ కుంజ రాంబాబు–కృష్ణవేణి, పొడుగు పోషాలు– ప్రియాంక, పొడుగు రాంబాబు లు కలిసి 3 ర్యాకులు పాఠశాలకు అందజేశారు. అనంతరం వారిని సన్మానించారు. అదేవిధంగా విద్యార్థులకు రాత పుస్తకాలు, తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు, 5వ తరగతి పూర్తి చేసుకొని వెళుతున్న 7గురు విద్యార్థులకు ప్రత్యేక బహుతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సొసైటి డైరెక్టర్ కిన్నెర నర్సయ్య, ముత్తారపు కట్ట మాజీ సర్పంచ్ మంకిడీ కృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్స్ సమస్య ల పై జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేత

- గోదాము నందు రేషన్ డీలర్కు తూకం వేసి బియ్యం లోడ్ వేయాలి. వుకే శేఖర్



**టేకులపల్లి,ఏప్రిల్23,ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షులు వుకే శేఖర్ రావు, జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో బుధవారం జాయింట్ కలెక్టర్ , జిల్లా పౌరసరఫాలశాఖ అధికారి నికీ కలిసి రేషన్ డీలర్స్ సమస్య ల పైన వినతి పత్రం అందజేశారు. రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వుకే శేఖర్ రావు మాట్లాడుతూ ఏప్రిల్ నుంచి సన్న బియ్యం పంపిణీ లో భాగంగా గోదాము నందు బియ్యం బస్తా తూకం వేయకుండా డీలర్ కు లోడ్ వేయడం తో డీలర్ కు నష్టం కలుగుతుంది అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గత మార్చి నెల లో రేషన్ షాప్ లలో మిగిలిన దొడ్డు బియ్యం నిల్వ లను షాప్ లలో ఉంచడం కష్టతరంగా మారిందని, బియ్యం తుట్టేలు కట్టి నాణ్యత కూలిపోతున్నాయని వారు అన్నారు. కావున రేషన్ షాపు లో నిల్వ ఉన్న దొడ్డు బియ్యం స్టాక్ ను గోదాం కు తరలించాలి. గోదాము నుంచి రేషన్ డీలర్ కు తూకం వేసి బియ్యం లోడ్ను పంపించాలని వారు జాయింట్ కలెక్టర్ కు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కీ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎ. రామా, జిల్లా కోశాధికారి బి .బాలు, జిల్లా ప్రచార కార్యదర్శి వి. వెంకటేష్, టేకులపల్లి మండల అధ్యక్షుడు ఎ. సంతులల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలి
- ప్రెస్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతిర్యాలీ







**అశ్వారావుపేట, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి:** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రెస్ క్లబ్ అసోసియేషన్ సభ్యులు పలు పార్టీల నాయకులు వివిధ సంఘాల పెద్దలు అన్నారు. ప్రెస్ క్లబ్ అశ్వరావుపేట ఆధ్వర్యంలో మహల్గాం ఉగ్రవాద దాడిని ఖండిస్తూ అసువులు బాసిన అమరవీరులకు నివాళులు అర్పిస్తూ పట్టణంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ''ఈ హేయమైన చర్యకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, కుల, మతాలు రాజకీయాలకు అతీతంగా ఉగ్రవాదంపై పోరాడాలన్నారు. ఆత్మీయులను కోల్పోయిన వారికి సానుభూతి తెలుపుతున్నామని, గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు, బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీ రామమూర్తి, తాడేపల్లి రవి, మందపాటి రాజమోహన్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, పలువురు ముస్లిం కమిటీ పెద్దలు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తిరుమలశెట్టి అప్పారావు, ప్రధాన కార్యదర్శి వలీపాషా, ఉపాధ్యక్షులు ముజాఫర్ ఖాన్,సీనియర్ పాత్రికేయులు లక్కిరెడ్డి కృష్ణరెడ్డి,జక్కుల రాంబాబు, నాగబాబు నాయుడు,కట్టా శ్రీనివాసరావు, నక్క సత్యనారాయణ,సాయి, కొల్లు రమేష్ నాయుడు, రవి నయీమ్, రజక సంఘం అధ్యక్షులు బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.